ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 16-05-2026 పేజీలు : 16

# అక్రమ ఇసుక రవాణా లారీ పట్టివేత

దమ్మపేట,మే 15, ( విజన్ ఆంధ్ర ) :తెలంగాణ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ లారీని దమ్మపేట మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్‌లోని దాచారం ఇసుక ర్యాంప్ నుంచి కుక్కునూరు,అశ్వారావుపేట, దమ్మపేట మీదుగా ముష్టిబండకు ఇసుక తరలిస్తుండగా టిప్పర్ లారీని తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు.డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, ఇసుక లోడ్ చేయించిన వ్యక్తులు, లారీ యజమాని, దిగుమతి చేసుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు కమిటీ

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు––త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



**కమిటీ చైర్మన్‌గా కే. కేశవరావు**

ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ--విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది.

**త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశం**

కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

### షాబాద్‌లో మూగబోయిన

# నిఘా నేత్రాలు...



- దొంగలకు వరంగా మారిన సీసీ కెమెరాలు
- సీసీ కెమెరాలు వంద శాతం... ఫలితం సున్నా
- మండల కేంద్రంలో పనిచేయని కెమెరాలు
- దొంగల బెడదను నివారించడం ఎలా?
- భయాందోళనలో ప్రజలు

7 పేజీలో...

# పట్టపగలే అక్రమ మట్టి దందా..!



- అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?
- పైసా చట్టం అమలు కేవలం పేరుకేనా..?
- సులానగర్‌లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు..
- అధికారులు మాత్రం కనిపించరా..?

15 పేజీలో...

## వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

8 పేజీలో...

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వెంటనే తగ్గించాలి

సామాన్యులపై కేంద్రం భారం మోపుతోంది

- ఎంసీపీఐయూ

3 పేజీలో...

# ఘోర రోడ్డు ప్రమాదం

- మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా
- యువతి మృతి

?చర్ల, మే 15 (విజన్ ఆంధ్ర) : మిర్చి కోత పనులు ముగించుకుని తిరిగి వెళ్తున్న కూలీల జీవితాల్లో ట్రాక్టర్ ప్రమాదం విషాదాన్ని నింపింది, డ్రైవర్ అతివేగం, మద్యం మత్తు కారణంగా ట్రాక్టర్ బోల్తా పడి ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి,



11 పేజీలో...

### గ్రామ భద్రతకు, నేరాల నియంత్రణకు

# మూడో కన్నుగా సీసీ కెమెరాలు కీలకం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో గ్రామ భద్రత, నేర నియంత్రణ కోసం నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బంక లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్సై పి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని నాలుగు దిక్కుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, నేటి నుంచి తోటపల్లి గ్రామం నిఘానేత్రంలో ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ యాదవ సంఘం, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.హుస్నాబాద్ ఎస్సై పి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ



భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇవి గ్రామానికి మూడో కన్నుగా పనిచేస్తాయని అన్నారు. ఏసీపీ ఎస్. సదానందం మాట్లాడుతూ సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామాల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. నేర పరిశోధనల్లో సీసీ ఫుటేజీలు కీలక ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తప్పనిసరిగా లైసెన్సు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ వల్ల ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, మానుక కుమార్ శాతవేణి అనూష చందు బొంగుని రేణుక రమేష్ గూళ్ల ఎల్లవ్వ గ్రామ కార్యదర్శి మహేందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి- ఎంపీడీఓ




పరిగి, మే 15(విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండల విద్యాధికారి వెంకట్, లైబ్రేరియన్ నారాయణ ఆధ్వర్యంలో దోమ మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో "గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ గ్యామ నాయక్ మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని మండల పరిధిలోని నాయకులు, విద్యావంతులు, మండల ప్రజలు, విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎంఈవో వెంకట్ మాట్లాడుతూ పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం దొరుకుతుందని, మానసిక బలం చేకూరుతుందని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, వార్డ్ మెంబెర్ వెంకటయ్య, సొసైటీ చెర్మాన్,జె.వెంకటయ్య, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయురాలు స్వాతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎంఆర్సీ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది, గ్రామ యువకులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బర్రె జహంగీర్ జన్మదిన వేడుకలు

భువనగిరి మే15( విజన్ ఆంధ్ర ): భువనగిరి పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరే కార్ శ్రీను శాలువాతో ఘనంగా సత్కరించి, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి మహేందర్, గాజుల కృష్ణ, గుత్తి శివుడు, పుట్ట శివకుమార్,సిల్వర్ శీను, గోపే ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రంథాలయ జ్ఞానోత్సవం

కొడంగల్ , ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర ):ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక – విద్యా వారోత్సవాల్లో భాగంగా మన గ్రంథాలయ జ్ఞానోత్సవం అను వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడంగల్ మండల విద్యాధికారి కల్వకోటి రాంరెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుస్తకం మనకు మంచి స్నేహితుడన్నారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థుల్లో పుస్తక పఠనం తగ్గిందని, చిన్న పిల్లలు మరియు యువతకు పుస్తక పఠనం అలవాటు చేయాలన్నారు. పుస్తకాల ద్వారానే సంపూర్ణ జ్ఞానాన్ని పొందగలమన్నారు. "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో" అని కందుకూరి వీరేశలింగం అన్నారని అదేవిధంగా "పుస్తకాలు లేని గది ఆత్మ లేని దేహం వంటిది" అని గాంధీజీ చెప్పారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి "ఇకిగాయ్" అను జపనీస్ పుస్తకం గూర్చి విశ్లేశించారు మరియు పుస్తక పఠనం ప్రాధాన్యతను వివరించారు.



అనంతరం పుస్తక ప్రదర్శనను నిర్వహించి గ్రంథాలయాన్ని తరచుగా సందర్శించే విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన గ్రంథాలయ జ్ఞానోత్సవం..

### విద్యార్థులు పుస్తకాలతో మమేకమై విజ్ఞాన ప్రపంచంలో విజయాలు సాధించాలి..

### - ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య వెల్లడి..

ఎల్లందు, మే 15 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో ఐదవ రోజు కార్యక్రమంగా గ్రంథాలయ జ్ఞానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కళాశాలలో సుమారు 4500 పైగా పుస్తకాలతో కూడిన విశాలమైన గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉందని తెలిపారు. విద్యార్థుల పాఠ్యప్రణాళికకు అవసరమైన సబ్జెక్టు పుస్తకాలతో పాటు ఉన్నత విద్య కోసం ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడే ఎంట్రన్స్ పుస్తకాలు, పోటీ పరీక్షల్లో విజయాలు సాధించేందుకు అవసరమైన కాంపిటేటివ్ బుక్స్ కూడా గ్రంథాలయంలో సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయాన్ని



సందర్శించి పుస్తకాలతో మమేకమవుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ఉన్నత విద్యా అవకాశాలు మరియు ఉన్నత ఉద్యోగాలను సాధించగలరని ఆయన సూచించారు. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనా శక్తి పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు, పి కృష్ణవేణి, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత,టి సురేందర్, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణ్ రావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా మెతుకు లింగారెడ్డి ఎన్నిక



కోహెడ విజన్ ఆంధ్ర మే 15 : తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు మెతుకు లింగారెడ్డి ఏడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో శుక్రవారం రోజున పురుషుల పొదుపు సంఘం 22వ వార్షిక మహాసభసమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వాహకులు కోహెడ పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు పిల్లి ప్రభాకర్ గౌడ్,పొన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.సంఘం ఆర్థిక లావాదేవీలు గణకులు వినిపించగా సభ్యులు ఆమోదించారు.అనంతరం పాలకవర్గం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా మెతుకులింగారెడ్డి ఉపాధ్యక్షులు ఇట్టిరెడ్డి మహేశ్వర్ రెడ్డి సభ్యులుగా ఇట్టిరెడ్డిశ్రీనివాస్ రెడ్డి,ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి,వట్టిపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వట్టిపల్లి రాజేందర్ రెడ్డి,మెట్టు సంజీవరెడ్డి,చల్ల శ్రీనివాస్ రెడ్డి,మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వట్టిపల్లి రవీందర్ రెడ్డి,తడకల రాయగోపాల్ రెడ్డి,గణకుల దయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు నిరసన తెలియజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



బోనకల్ మే15 (విజన్ ఆంధ్ర): బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు ఆ గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోరకు తెలియజేశారు.అనంతరం మహిళా సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మంద కరుణ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, ఎస్ కే మౌలాలి, కొత్తపల్లి జాను కొమ్ము స్వామి దాసు, ముత్తారపు దేవ స్వామి, కోసూరి ప్రసాదు, గుంటూరు నాగేశ్వరరావు, సాదం శ్రీను, చింతలచెరువు మదారయ్య, కోసూరి మమత, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### .... దోమ మండల అభివృద్ధి అధికారి గ్యామ

దోమ, మే15 (విజన్ ఆంధ్ర ): యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని దోమ మండల అభివృద్ధి అధికారి గ్యామ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళికలో భాగంగా దోమ మండల కేంద్రంలో శుక్రవారం నాడు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా దోమ మండల అభివృద్ధి అధికారి గ్యామ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని అన్నారు పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం దొరుకుతుందని, మానసిక బలం చేకూరుతుందని, విద్యార్థులు యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, సర్పంచ్ శివకుమార్ రెడ్డి, వార్డ్ మెంబెర్ వెంకటయ్య, పి ఏ సి ఎస్ డైరెక్టర్ జె.వెంకటయ్య జిహెచ్ఎం విజయ్ కుమార్ , స్వాతి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

కోహెడ విజన్ ఆంధ్ర మే 15 : సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ శనిగరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లి. గ్రీన్వేస్ బయో ఎనర్జీ ప్రై.లి.కంపెనీ వారి సౌజన్యంతో సహకారంతో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సీసీ కెమెరాలను ప్రారంభించడం కోసం ముఖ్య అతిథిగా అదనపు డీసీపీ కుషాల్కర్ విచ్చేసి సీసీ కెమెరాల ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను గ్రామంలోని.ప్రధాన కూడళ్ల బస్‌స్టేషన్,గ్రామం ఎంట్రీ,ఎగ్జిట్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా,రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయి,రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని,గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు.వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు,బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100,షీటీమ్‌కు సంప్రదించాలని



సూచించారు.ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకంగా మారుతుందని చెప్పారు.అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు.గ్రామంలోని సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించిన వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లి. గ్రీన్వేస్ బయో ఎనర్జీ ప్రై.లి. కంపెనీ వారినిఅభినందించారు.ఈ సీసీ కెమెరా ఏర్పాటులో మండల,గ్రామాల్లో ప్రజలు,వ్యాపారులు,యువత సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి ఐ శ్రీను,ఎస్సై అభిలాష్,గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య,ఉప సర్పంచ్ పెరుక బుచ్చయ్య,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మహిళా పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వెంటనే తగ్గించాలి

### సామాన్యులపై కేంద్రం భారం మోపుతోంది : ఎంసీపీఐయూ

బెల్లంపల్లి, మే 15 విజన్ ఆంధ్ర : దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచడంపై ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కమిటీ నిరసన వ్యక్తం చేసింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడారు.
ఎన్నికల ముందు ఇంధన ధరలు తగ్గిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వరుసగా ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతోందని విమర్శించారు. పెరిగిన ధరల ప్రభావంతో నిత్యావసరాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.
ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, డీజిల్ ధరల పెంపుతో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోగరి రాహుల్, శేఖర్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి బస్తీలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

బెల్లంపల్లి, మే 15 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్తీ ప్రాంతంలో శుక్రవారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కె. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసి, కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను సీజ్ చేశారు.
ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. అపరిచితులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

50 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సీజ్



కాలనీల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల అరెస్టులను ఖండిస్తున్నాం- -పూస శ్రీనివాస్

భువనగిరి మే15( విజన్ ఆంధ్ర ): తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర పూస శ్రీనివాస్ ను శుక్రవారం ఉదయం భువనగిరి టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పూస శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులని అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు కనీస గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అరెస్టును మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బేషరతుగా చీమ శ్రీనివాస్ ను, ఉద్యమ నాయకులందరినీ విడిచిపెట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరంతో సంబంధం లేని కొందరు వ్యక్తులు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు తమను అరెస్టు చేశారని శ్రీనివాస్,మధు తెలిపారు.





## మేత కోసం వెళ్లిన గొర్రెలు మృతి..

కుకునూరుపల్లి, మే 15,విజన్ ఆంధ్ర : మేతకు వెళ్లిన గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో చోటు చేస్కుంది. మండల కేంద్రానికి చెందిన భూమల్ల మల్లేశం, అర్కతాల బిక్షపతిలకు సంబందించిన గొర్రెలు రోజులాగే మేతకు వెళ్లాయి. గొర్రెలు మేత మేస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా అస్వస్థకు గురి కావడంతో, వారు స్థానిక పశు వైద్యాధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలికి చేరుకున్న డాక్టర్ గొర్రెలను పరిశీలన చేసి, చికిత్స అందిస్తున్న క్రమంలో గొర్రెలు చనిపోయినట్లుగా డాక్టర్ తెలిపారు. జొన్న సొప్ప మేస్తున్న క్రమంలో అందులో గుళికలకు సంబందించిన క్రిమి సంహారకాలు ఉండడంతో అవి తిన్నందుకే గొర్రెలు మృతి చెందాయని వారు పేర్కొన్నారు.

## తాడిచెర్ల జూనియర్ కళాశాలలో
## ఘనంగా గ్రంథాలయ దినోత్సవం



మల్హర్, మే 15 విజన్ ఆంధ్ర :: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి పర్యవేక్షణలో గ్రంథపాలకులు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో గ్రంథాలయం యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యతలను వివరించారు. నిరంతర గ్రంథ పఠనం ద్వారానే జ్ఞానము పెరుగుతుందని, ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేసుకోకుండా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బుక్స్ ఎగ్జిబిషన్, రీడింగ్ ఆక్టివిటీస్ నిర్వహించారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ లైబ్రరీల వినియోగం మరియు వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ సమీరా, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## గ్రంథాలయోత్సవం

బెల్లంపల్లి, మే 15 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం గ్రంథాలయోత్సవం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న విద్యా వారోత్సవాల్లో ఐదో రోజు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. గ్రంథాలయ ఇన్‌చార్జి, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ల వారీగా పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కళాశాల గ్రంథాలయంలోని అకాడమిక్ పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను కూడా ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న గ్రంథాలయ వనరులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రతుకు బండి లాగాలని తపించే ప్రైవేట్ కార్పొరేట్ టీచర్లపై అడ్మిషన్ టార్గెట్ వేధింపులు తక్షణమే ఆపాలి

## – ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్



చర్ల, మార్చి 4 (విజన్ ఆంధ్ర): చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కోంటా లో సిఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ప్రతాప్‌గఢ్ సెక్టార్ మరియు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) రాజేష్ పాండే మార్గదర్శకత్వంలో, 217/ బిఎన్ కమాండెంట్ విజయ్ శంకర్ నేతృత్వంలోని సీ/217 బి/ఎన్ మరియు కిష్టారామ్ పోలీస్ పార్టీ సంయుక్తంగా రెండు మావోయిస్టు స్మారక చిహ్నాలను విజయవంతంగా కూల్చివేసాయి. కూల్చివేసిన నిర్మాణం 40 అడుగుల ఎత్తైన స్మారక చిహ్నం, మొదట 2018 అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్మించబడింది మరియు దానిపై మావోయిస్టుల టేట్ భీమాయ్, దేశు గుట్టే రాజే, సోడి హుగా, కమలు పోజానా మరియు సోడి హిడ్మె పేర్లతో చెక్కబడింది. సక్లేర్ గ్రామంలో, సి/217 బి ఎన్ మరియు కిష్టారామ్ పోలీస్ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రెండు స్మారక చిహ్నాలను విజయవంతంగా కూల్చివేసారు, ఈ ప్రాంతంలో ఇకపై భయం రాజకీయాలు ఉండవని భద్రతా బలగాలు స్పష్టమైన సందేశాన్ని పంపారు.

స్థానిక నివాసితుల మద్దతుతో, బెటాలియన్ తన అధికార పరిధిలోని ఏవైనా ఉగ్రవాద చిహ్నాలను గుర్తించి తొలగించడానికి స్థానిక సమాజంతో చురుకుగా పాల్గొంటోంది. స్మారక చిహ్నాలను కూల్చివేయడంతో గ్రామ వాతావరణం గణనీయంగా మారిపోయింది. స్మారక చిహ్నాలను కూల్చివేయడంతో, స్థానికులు సిఆర్పిఎఫ్ మరియు పోలీసు బృందం పట్ల తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. వారు భారత త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ భారత్ మాతా కీ జై అని నినాదాలు చేయడంతో దళ సిబ్బందికి మనోధైర్యం మరింత పెరిగింది.

# వంగర గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ గది నిర్మాణానికి భూమి పూజ



భీమదేవరపల్లి మే 15 (విజన్ ఆంధ్ర) : వంగర గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ గది నిర్మాణ పనులకు ఈరోజు భూమి పూజ చేసిన వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడం గ్రామపంచాయతీ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని, అందుకే ఆధునిక సదుపాయాలతో వాటర్ ప్లాంట్ గది నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉల్లాల రమేష్, వార్డు సభ్యులు రఘునాయకుల మహేష్, శ్రీరామోజు మొండయ్య, గజ్జల రమేష్ ,అలాగే గ్రామస్తులు కొండా తిరుపతి, గజ్జల సంజీవ్, గిద్దె శ్రీనివాస్, మంచాల తిరుపతి, సోమిరెడ్డి ,లింగారెడ్డి, పరశురాం, రొడ్డ అజయ్, వల్లాల ఇందిర, మంజుల, వనజ మేదరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ ఉన్న పంటల సాగుతోనే రైతులకు అధిక లాభాలు

## కేవీకే శాస్త్రవేత్త సాధ్వి సూచన



తాండూర్, మే 15 విజన్ ఆంధ్ర : రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై దృష్టి సారించాలని కేవీకే శాస్త్రవేత్త సాధ్వి సూచించారు. తాండూర్ మండలం ద్వారకాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధ్వి మాట్లాడుతూ పంటల విభిన్నీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. సమతుల్య ఎరువుల వినియోగం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపిక, ఆధునిక సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం, విలువ ఆధారిత పంటల సాగు, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే పద్ధతులను వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు వ్యవసాయ సంబంధిత ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చి ఆధునిక సాంకేతికతలపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసాడి తిరుపతి, ఉపసర్పంచ్ మిట్ట దుర్గా, మండల వ్యవసాయ అధికారిని సుష్మ, ఉద్యానవన అధికారిని అర్చన, ఏఈఓ శంకర్, పంచాయతీ కార్యదర్శి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





# నవశకం ఆధ్వర్యంలో సంఘ సేవకులకు ఘన సన్మానం

మధిర,మే15(విజన్ ఆంధ్ర)గత సంవత్సర కాలంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందిన ప్రముఖ సేవా సంస్థ నవశకంఆధ్వర్యంలో ఈరోజు క్లబ్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మధిరకు చెందిన పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులు కూరపాటి సురేష్, వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, ముఖ్యఅతిథి డాక్టర్ కోట రాంబాబు విచ్చేసినారు. సన్మాన గ్రహీతలు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, పుల్లఖండం చంద్రశేఖర్, మాధవరపు నాగేశ్వరరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, తలుపుల వెంకటేశ్వర్లు, లంకా కొండయ్య, దోర్నాల రామకృష్ణ, నిస్సిహరిణి, స్వర్ణకుమారి, వంగవేటి రాజశేఖర్, నకిరికంటి గోవిందు, పల్లపోతు ప్రసాదరావు, శ్రీ పాలశెట్టి వెంకట్రావు, వనమా కిరణ్ కుమార్, బాబ్లా, యడవల్లి నాగభూషణం, శ్యామారావు తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ చార్టర్ ప్రెసిడెంట్ మరియు మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావును (నరసింహమూర్తి) ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ నవ శకం చేస్తున్న సేవా కార్యక్రమాల్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రజారంజక సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

# దేవాపూర్ సిమెంట్ ప్లాంట్‌లో లోడింగ్ కార్మికులకు శాశ్వత ఉద్యోగాల కల్పన కోరుతూ వినతి

బెల్లంపల్లి మే 15 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం దేవాపూర్‌లోని ఒరియెంట్ సిమెంట్ / అదాని సిమెంట్ ప్లాంట్‌లో పనిచేస్తున్న లోడింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత, శాశ్వత ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం గుర్తింపు కొక్కిరాల సత్యపాల్ రావు నాయకత్వంలో యూనియన్ ఒరియెంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులు యాజమాన్యం, కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో లోడింగ్ నాయకులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. లోడింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా సంస్థకు కీలకమైన, నిరంతర సేవలను అందిస్తున్నప్పటికీ ఇప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులుగానే కొనసాగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కార్మిక చట్టాల ఉద్దేశ్యాలకు విరుద్ధమని పేర్కొన్నారు.

వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల నియమావళి--2020, కాంట్రాక్ట్ కార్మికుల నియంత్రణ మరియు రద్దు చట్టం--1970 ప్రకారం ఈ పనిని “నిరంతర స్వభావం కలిగిన పని”గా గుర్తించి, కాంట్రాక్ట్



విధానాన్ని రద్దు చేసి సంబంధిత కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ మేరకు దేవాపూర్ ప్లాంట్ యాజమాన్యంతో పాటు మంచిర్యాల సహాయ కార్మిక కమిషనర్, రామగుండం సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయాలకు వినతిపత్రాలు అందజేశారు.

కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

## - పన్నీర్ తయారీ కేంద్రానీ ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, మే 15, (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో బాలాజీ డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. యజమాని వంశీకి శుభాకాంక్షలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో డయాగ్నొస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. ఉట్నూర్ పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య పరీక్షల చేసుకోవడానికి సులువుగా ఉండేందుకు ఇలాంటి ల్యాబ్స్ ఏర్పాటు చేయడం ఉపయోగకరం అన్నారు. ఉట్నూర్ మండలం రాంజీ గోండ్ నగర్ లో పన్నీర్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు.



సెర్ప్ అధ్వర్యంలో సబ్సిడీ ద్వారా యువత స్వయం ఉపాధి ద్వారా ఎదగాలని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్.

పరిగి, మే 15(విజన్ ఆంధ్ర ): దోమ మండల పరిధిలోని పాలేపల్లి, దిర్సంపల్లి గ్రామాలలో సెర్ప్ ద్వారా గ్రామ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్, అదనపు డిఆర్డివో నర్సి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో ఏర్పాటు చేయవలసినటువంటి మౌలిక వసతులు, గన్ని బ్యాగులు, పుస్తక నిర్వాహణ, కొనుగోలు చేసినటువంటి ధాన్యాన్ని మిల్లులకు పంపడానికి కావాల్సిన ట్రాన్స్పోర్టేషన్ , ధాన్యం కొనుగోలు చేసినటువంటి రైతుల యొక్క సమాచారాన్ని ట్యాబ్ నందు ఎంట్రీ చేస్తున్నటువంటి సమాచారాన్ని పరిశీలించారు. ధాన్యం యొక్క కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం కొమురయ్య, డిపిఎం నర్సింలు కమిటీ సభ్యులు, సిసిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి..

పరిగి, మే 15(విజన్ ఆంధ్ర ): పరిగి నియోజకవర్గం లో వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వెంకటాచారి. ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారము పరిగి మండలంలో సుల్తాన్ పూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిగి వెంకట సాయి రైస్ మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు




పరిగి మండలం లో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎంసిఎస్ మోహన్ కృష్ణ ,డిఎస్ఓ సుదర్శన్, తహసీల్దార్ వెంకటేశ్వరి. ఎంపీడీవో హరి ప్రియ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లుల్లో ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

**ా హమాలీల సంఖ్య పెంచి షిఫ్ట్‌ల వారీగా పని చేయించాలి**

**- పెండింగ్ లేకుండా వెంటనే ఓపీఎంఎస్ అప్‌లోడ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం**

దౌల్తాబాద్, మే 15 (విజన్ ఆంధ్ర): వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు మిల్లుల్లో దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. దిగుమతిలో ఎలాంటి జాప్యం లేకుండా ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్‌ల వారీగా పని చేయించాలని సూచించారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ముత్యం పేట గ్రామంలోని స్వాతి ఇండస్ట్రీస్, రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని శివసాయి బాలాజీ ఇండస్ట్రీస్‌లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్న ధాన్యాన్ని మిల్లులకు తరలించిన వెంటనే దిగుమతి చేయాలని స్పష్టం చేశారు. లారీలు, ట్రాక్టర్లలో వచ్చిన ధాన్యం మిల్లుల వద్ద ఎక్కువసేపు నిల్వ ఉండకుండా వెంటవెంటనే దిగుమతి చేయాలని మిల్లర్ యజమానులకు సూచించారు. దిగుమతిలో ఆలస్యం జరగకుండా గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని కొనుగోలు కేంద్రాల వారీగా విధులు కేటాయించాలని



తెలిపారు. హమాలీలు అందుబాటులో ఉంటే ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని రైతులకు సూచించారు.

ధాన్యం దిగుమతి పూర్తికాగానే మిల్లర్ అక్నాలెడ్జ్‌మెంట్, ట్రక్ షీట్ జనరేషన్, ఓపీఎంఎస్ అప్‌లోడ్ వంటి ప్రక్రియలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం రెవెన్యూ అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులు సన్న వడ్ల సాగుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తున్నదని, జిల్లాలో పండే సన్న బియ్యం స్థానిక అవసరాలకు సరిపోతుందని తెలిపారు. ప్రస్తుతం రేషన్ దుకాణాలకు అవసరమైన సన్న బియ్యం కోసం ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్ యజమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం చేయాలి



బూర్గంపాడు మండల ప్రతినిధి మే 15 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గతంలో సుందరయ్య నగర్ కాలనీలో సిసి రోడ్లు వేశారు ఇంకా కొన్ని రోడ్లు మిగిలిపోయాయి ఆ రోడ్లని వెంటనే వేయాలని వర్షాకాలం రాబోతుందని మళ్లీ ఆ రోడ్లన్నీ బురదగుతాయని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ూని. అభిదా కోరింది అంతేకాదు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని రెండు ఫోటోలు తీసి పద్ధతి రద్దు చేయాలని కళ్ళు తీసే పద్ధతి రద్దు చేసి పాత పద్ధతిలోని పని చేయించాలని అర్హత కలిగిన వారికి జాబ్ కార్డు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కనకం వెంకటేశ్వర్లు సాహిదా రామ ముంగి లక్ష్మి మౌలాంబిషకీరా తదితరులు పాల్గొన్నారు

---

# అమ్మ జ్ఞాపకాన్ని అల్లాహ్ సేవలో అజరామరం చేస్తున్న తనయుడు..

చేవెళ్ల,మే 15 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధి కన్నడ వార్డుకు చెందిన మహమ్మద్ యాసిన్ మాతృస్మృతిని చిరస్థాయిగా నిలిపే అరుదైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆరేళ్ల క్రితం కన్నుమూసిన తన తల్లి 'సలీమా బేగం' జ్ఞాపకార్థంగా వికారాబాద్ జిల్లా పూడూరు మండలం నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో స్వంత నిధులతో మసీదు నిర్మించారు. ఈ నెల 16వ తేదీ (శనివారం) నేడు ఈ పవిత్ర మసీదును ప్రార్థనల నడుమ ప్రారంభించనున్నారు. ఆ ప్రాంతంలో అల్లాహ్‌ను స్మరించేందుకు, నమాజ్ ఆచరించేందుకు మసీదు లేకపోవడం ఆయనను ఈ మహత్తర కార్యానికి ప్రేరేపించింది. తల్లి ప్రేమను కన్నీటిలో కాదు, ఖైరాత్‌లో నిలపాలని భావించిన యాసిన్ ఈ సేవను సదఖా – ఏ – జారియాగా మలిచారు. మసీదులో వినిపించే ప్రతి అజాన్, జరిగే ప్రతి నమాజ్, చేసే ప్రతి దువా వల్ల కలిగే సవాబ్ తన తల్లికి చేరాలని ఆయన మనసారా కోరుకుంటున్నారు. తన సంపాదనను సమాజ హితానికి వినియోగిస్తూ నిజమైన ఇన్‌సానియత్‌ను చాటుతున్నారు. మాతృభక్తి, మానవతా దృక్పథం, ముస్లిం సంప్రదాయం కలిసిన ఈ కార్యం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. తల్లిని స్మరించుకునే ఉత్తమ



మార్గం సేవేనని మహమ్మద్ యాసిన్ తన చేతల్లో నిరూపిస్తున్నారు. మసీదు నిర్మాణం ద్వారా తల్లి పేరును తరతరాలకు గుర్తుండేలా చేస్తున్న ఆయనకు పలువురు అభినందనలు తెలియజేస్తూ.. ఈ సత్కార్యానికి అల్లాహ్ మరింత బరఖత్ ప్రసాదించాలని దువా చేస్తున్నారు.

## కొయ్యూరు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు పోషకాహార పంపిణీ

మల్హర్, మే15 విజన్ ఆంధ్ర :మండల పరిధిలోని కొయ్యూరు గ్రామపంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బలవర్ధకమైన పోషకాహారాన్ని పంపిణీ చేశారు. గర్భిణీలకు 'బాలామృతం, కోడిగుడ్లు, పాలు తదితర పోషక పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కొండ రాజమ్మ మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు. ఎంపీడీఓ క్రాంతి కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు మరియు గర్భిణీలు పాల్గొన్నారు.

---

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

కోహెడ విజన్ ఆంధ్ర మే 15 : సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ శనిగరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వైట్ ఫీల్ట్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయో ఎనర్జీ ప్రై.లీ. కంపెనీ వారి సౌజన్యంతో సహకారంతో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సీసీ కెమెరాలను ప్రారంభించడం కోసం ముఖ్య అతిథిగా అదనపు డీసీపీ కుషాల్కర్ విచ్చేసి సీసీ కెమెరాల ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను గ్రామంలోని. ప్రధాన కూడళ్లు బస్‌స్టేషన్, గ్రామం ఎంట్రీ, ఎగ్జిట్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు



ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.

మహిళలకు,బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకంగా మారుతుందని చెప్పారు. అనుమనాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. గ్రామంలోని సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించిన వైట్ ఫీల్ట్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయో ఎనర్జీ ప్రై.లీ. కంపెనీ వారినిఅభినందించారు. ఈ సీసీ కెమెరా ఏర్పాటులో మండల, గ్రామాల్లో ప్రజలు, వ్యాపారులు, యువత సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ , కోహెడ ఎస్సై అభిలాష్, గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య,ఉప సర్పంచ్ పెరుక బుచ్చయ్య, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మహళలు పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## షాబాద్‌లో మూగబోయిన

# నిఘా నేత్రాలు...

- దొంగలకు వరంగా మారిన సీసీ కెమెరాలు
- సీసీ కెమెరాలు వంద శాతం... ఫలితం సున్నా
- మండల కేంద్రంలో పనిచేయని కెమెరాలు
- దొంగల బెడదను నివారించడం ఎలా?
- భయాందోళనలో ప్రజలు

షాబాద్, మే 15(విజన్ ఆంధ్ర): షాబాద్ మండల కేంద్రంలో ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం నిర్వీర్యంగా మారాయి.మండలంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, వ్యాపార ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు పనిచేయకపోవడంతో నేరస్తులకు అదుపు లేకుండా పోతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు,ప్రజాప్రతినిధులు భారీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో "షాబాద్ మొత్తం నిఘా నేత్రాల పర్యవేక్షణలో ఉంటుంది" అని ప్రకటించినా, ప్రస్తుతం వాటిలో చాలా వరకు పనిచేయకపోవడం గమనార్హం. వంద శాతం కెమెరాలు ఉన్నా, ఫలితం మాత్రం శూన్యంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగాబస్టాండ్ పరిసరాలు, మార్కెట్ ప్రాంతం, బ్యాంకులు, పాఠశాలల వద్ద ఉన్న కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగతనాలు, అనుమానాస్పద కదలికలను గుర్తించడం కష్టమవుతోంది. ఇటీవల చోటుచేసుకుంటున్న చోరీ ఘటనల నేపథ్యంలో ప్రజల్లో భయం నెలకొంది. రాత్రి వేళల్లో బయటకు వెళ్లేందుకు కూడా కొందరు వెనుకాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నేరాలను అరికట్టడంలో పోలీసులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నేరస్తులను గుర్తించడానికి కీలకంగా ఉపయోగపడే దృశ్యాలు అందుబాటులో లేకపోవడం దర్యాప్తును ప్రభావితం చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పనిచేయని కెమెరాలను మరమ్మతు చేసి తిరిగి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. భద్రత కోసం ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిజంగా పనిచేస్తేనే ప్రజలకు రక్షణ కలుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# మల్టీ డిపార్ట్మెంటల్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం జనరల్ మేనేజర్

భూపాలపల్లి జిల్లా : 15 మే ( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ నుండి సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల ఏర్పాట్లపై భూపాలపల్లి ఏరియా లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరైఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, పని గంటలను వృథా చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ప్రతి ఉద్యోగి వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఇతర ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సంస్థ రూపొందించే ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఉద్యోగులందరూ సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. వినియోగదారులు



సంస్థపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం. ా. కవీంద్ర ,ఏజీఎం (ఐఈడి) జోతి,ఎస్ఎంఓ డాక్టర్ పద్మజ, కేటికే ఓసీ -3 పిఓ బిక్షమయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, డీజిఎం (ఎఫ్ఏ) రాజేశ్వర్ , డీజిఎం (క్వాలిటీ) కృష్ణ ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, పర్సనల్ మేనేజర్, ఎస్ .శ్యాంసుందర్, గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి .మధుకర్ రెడ్డి , వివిధ యూనియన్ నాయకులు, ఉత్తమ ఉద్యోగులు, వివిధ గనులు విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి కేంద్రం ప్రజలపై అధిక భారం మోపింది

## వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని స్థానిక టిఆర్ఎస్ నేతల డిమాండ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై అధిక భారం మోపిందని ఆరోపించారు.ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, తాజాగా మరోసారి మూడు రూపాయలకుపైగా పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయ కోతల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పశ్చిమ ఆసియా దేశాల్లో యుద్ధ పరిస్థితుల కారణంగా ధరలు పెరుగుతాయని ప్రచారం జరిగినదే నిజమైందని అన్నారు. నాలుగు





రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాక కేవలం మూడు రోజుల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందని విమర్శించారు. ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే బీజేపీ ఇప్పుడు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సూరం పర్శరాములు, యాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాచి నీరు పారుతున్న పట్టించుకోని ప్రధాన పుష్కర ఘాట్ రోడ్డు అభివృద్ధి.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ కానరాని రోడ్లు మాత్రం కళారి.. ఇదేనా అభివృద్ధి తీరు..

మహదేవపూర్ మే 15 (విజన్ ఆంధ్ర) : కాళేశ్వరంలో త్వరలో జరగబోయే సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా, అవసరము లేని తాత్కాలిక అంతర్ రోడ్లు, అభివృద్ధి పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ ఉపయోగ పడని నాణ్యతలేని నామమాత్రపు రహదారుల పనులను షో చేస్తూ అధికారులు హడావుడి చేస్తున్నారంట..గత సంవత్సరాలలో జరిగిన పుష్కరాల ప్రారంభ మప్పటి నుంచి, బస్టాండు నుండి, నది తీరం వరకు, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం, కాళేశ్వరం గ్రామం అభివృద్ధి ప్రదాత, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి, మంథని నియోజక వర్గం స్థానిక ఎమ్మెల్యే, కీ.శే. గౌరవ పెద్దలు, శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు సార్ గారి హయాంలో అతిథులు, భక్తులు, స్థానికులు అత్యంత పవిత్రమైన రహదారిగా భావించి, నాటి ముఖ్యమైన అతిథుల అందరి సమీక్షలో చర్చించుకుని బస్టాండు నుండి నది తీరం వరకు గల ఇరుకు రహదారిని గ్రామస్తులందరినీ రిస్కు తీసుకొని ఒప్పించి మెప్పించి, వెడల్పు చేయించి త్వరితంగా పాద భక్తులకు ఇబ్బంది కలగ నీయకుండా ఫార్మేషన్ రోడ్డు వేయించి, ప్రధాన



పుష్కర ఘాట్ రహదారిగా నామకరణం చేయించారు. కానీ నేడు దానికి విరుద్ధంగా అదే రహదారిని పాచి నీళ్ల రహదారిగా మార్చేస్తు మరుగున పడేస్తున్నా రంటె...రాజకీయాల అండతో కొందరు దుష్ట శక్తులు స్వార్థపరులు, అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకుని,

మాయమాటలతో పెత్తనం చలాయిస్తూ, వారికి తప్పుడు సమాచారం రూట్లు కల్పించి చూపిస్తూ, మెయిన్ రోడ్డు వెడల్పు, సెంటర్ లైటింగ్ సిస్టం, ఇరుప్రక్కల డ్రైనేజ్ పనులు జరగకుండా అభివృద్ధిని అడ్డుకుంటు, అక్కరకు రాని రహదారులకు మరమ్మతులు ఏర్పరచి, తాత్కాలికంగా నిర్మిస్తూ, డబ్బులు వృధాగా ఖర్చు చేయిస్తూ, అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారట..లి

లిప్రభుత్వంలో అతి కీలక మైన మంత్రివర్యులు, స్థానిక ఎమ్మెల్యే, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సార్ గారు ఇట్టి అతి ముఖ్య విషయాలను త్వరగా పరిగణలోకి తీసుకొని, దీనిపై పునరాలోచించి, అత్యంత ముఖ్యమైన ప్రధాన పుష్కర ఘాట్ రహదారిపై, ఈ సరస్వతి నది అంత్య పుష్కరాల అభివృద్ధి పనులలోనే చేర్పించి, ప్రత్యేక దృష్టి సారించి, త్వరితంగా పర్మినెంట్ అభివృద్ధి పనులను చేయించి, పంతులు అభివృద్ధి ప్రదాత స్వర్గీయ, శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు సారు గారి జ్ఞాపకార్థంగా భావించి, ప్రత్యేక అందమైన హంగులతో అతి సుందరంగా ఆకర్షణీయంగా గుర్తింపుగా తీర్చిదిద్దించి అంతర్ రాష్ట్రాల నుండి వచ్చి వెళ్ళే అతిథులు, భక్తులు, స్థానిక నియోజకవర్గ ప్రజలు, గ్రామస్తులకు, మీ ద్వారా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విముక్తి కలిగించాలని అందరూ ఆశిస్తున్నారు సార్లి

# అక్రమంగా ఇసుక, కలప తరలిస్తే చర్యలు తప్పవు



కుల్కచర్ల, మే 15(విజన్ ఆంధ్ర): అక్రమంగా ఇసుక, కలప తరలిస్తే చర్యలు తప్పవని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... బొంరెడ్డి వల్లి గ్రామ సమీపంలో తమ పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ ను గుర్తించడం జరిగిందన్నారు. ట్రాక్టర్ ను నిలిపి డ్రైవర్ ను వివరాలు అడగగా ఎలాంటి అనుమతి పత్రాలు లేనట్లుగా గుర్తించామన్నారు. అదే విధంగా కుల్కచర్ల సమీపంలో కలప ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని ఠాణాకు తరలించినట్లు చెప్పారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు. ఎవరైనా కలప, ఇసుక రవాణా చేయాలనుకుంటే అనుమతులు తప్పనిసరి అని కుల్కచర్ల ఎస్సై తెలియజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలన



పరిగి, మే 15 (విజన్ ఆంధ్ర) : పరిగి మండలం గడిసింగపూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ఎంపీడీవో హరిప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొంత ఆలస్యం జరిగినా ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లర్లకు తరలించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. హమాలీలు, లారీల కొరత లేకుండా ధాన్యం తరలింపునకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు, గ్రామ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని విస్తరించుకోవాలి: కాలే యాదయ్య

చేవెళ్ల, మే 15 (విజన్ ఆంధ్ర) : పుస్తక పఠనం విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించి విజయపథంలో ముందుకు నడిపిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల గ్రంథాలయంలో విద్యా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు ప్రతిరోజూ చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని వివరించారు. నాణ్యమైన విద్యతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్,కౌన్సిలర్ లు బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, మూడవత్ కృష్ణ నాయక్, పిఏసీఎస్ చైర్మన్



దేవర వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, మండల్ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు లొంక శ్రీనివాస్ గౌడ్, నాయక్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బేగరి రాములు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్, ఖాదీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో జాతీయ జనన గణన నమోదుపై అవగాహన కార్యక్రమం

## సాంస్కృతిక కళాకారులచే అవగాహన ర్యాలీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో 16వ జాతీయ జనగణన 2027నమోదు కార్యక్రమం కొరకై కళాకారుల బృదంచే సాంస్కృతిక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో జనన గణన కార్యక్రమం ప్రారంభించబడిందని ఇంటింటికి సర్వే అధికారులు వచ్చి వివరాలను నమోదు చేసుకుంటారని ఎలాంటి అపోహాలు అనుమానాలకు తావులేకుండా వివరాలు నమోదు చేసుకోవాలని పట్టణ ప్రజలను కోరారు. 2021లో జరగవలసిన జాతీయ జనగణన కోవిడ్ కారణంగా వాయిదా వాయిదా పడిందని 2027గా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇంటింటికి వచ్చి సర్వే అధికారులకు పట్టణ ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అందజేయాలన్నారు. స్థానిక కౌన్సిలర్లు కూడా ప్రజల్లో



అవగాహన కల్పించి సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్,బోల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్, పూదరి వరప్రసాద్, బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి,బత్తుల స్వరూపరవీందర్, బూరుగు లతకృష్ణస్వామి,చెన్నవేణి అనూషసాగర్, సావుల మంజుల, కొండ రజిత, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి హసన్, మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆర్పీలు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ శాఖ నుండి పాడి పశువులు పెంచుకోవడానికి 70% సబ్సిడీ రుణాలు

**- ఎస్ హెచ్ జి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని హుస్నాబాద్ఎం పీడీవో రామగిరి రమేష్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 15 :సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం బీసీ వెల్ఫేర్ శాఖ నుండి అర్హులైన,ఆసక్తి గల ఎస్ హెచ్ జి మహిళలకు 70%సబ్సిడీతో పాడి గేదెలను/ఆవులను అందించడానికి దరఖాస్తులను కోరడం జరుగుతుందని హుస్నాబాద్ ఎంపీడీవో రామగిరి రమేష్ తెలిపారు. ఈ సందర్బంగా మండలంలోని అర్హులైన,ఆసక్తి గల ఎస్ హెచ్ జి సభ్యుల నుండి దరఖాస్తులను వెంటనే సేకరించి,కన్సాలిడేట్ రిపోర్ట్ ను జిల్లా అధికారులకు అందజేయాలన్నారు.యూనిట్ విలువ రెండు లక్షలు ఉంటుందని,సబ్సిడీ;70% లక్ష నలభై వేరే వరకు బ్యాంకు కాన్సంట్ ;30% 30000 ఉంటుందన్నారు.అర్హతలు ఎస్ హెచ్ జి సభ్యురాలగా కనీసం 10 గుంటల వ్యవసాయ సాగు భూమి వయస్సు;21-59సంవత్సరం ఆదాయం;రూ 1.50 లక్షలు,పాడి గేదల/ఆవుల పెంపకంపై అనుభవం ఉండాలన్నారు. భూమి కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.దరఖాస్తు ఫారంపై సభ్యురాలు పేరు,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ దరఖాస్తు దారాలు పేరున మాత్రమే ఉండాలన్నారు.పై నిబంధనలు పాటించి,సభ్యులను గుర్తించి ,సేకరించిన వివరాలు, డాక్యుమెంట్స్ ను సబ్మిట్ చేసుకోవాలని కోరారు. హుస్నాబాద్ కోహెడ ఆక్కనపేట మండలాలకు వర్తిస్తుందన్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జన్నారం, మే 15 (విజన్ ఆంధ్ర) : వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావి వ్వకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచిం చారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని జన్నారం, మొర్రిగూడ గ్రామలలో ఏర్పాటు చేసిన

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మి ల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాల



ని, ధాన్యం దెబ్బతినకుండా నిల్వ ప్రక్రియ సమర్థ వంతంగా చేపట్టాలని అధికారులకు ఆయన సూ చించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లా రీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లు ల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగ వంతంగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మం డలకేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలను సంద ర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప రిశీలించారు. ప్రస్తుతం వేసవి సెలవులు అయినం దున వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ బక్కయ్య, ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, మార్కె ట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ ,పోనకల్ గ్రామ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వార్డు సభ్యు లు మోసిన్ షా ఖాన్, కార్యదర్శి రాహుల్, బిల్ కలె క్టర్ అనిల్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు వున్నారు.

## కాటారం డివిజన్‌లో నేడు విద్యుత్ సరఫరాలో బ్రేక్

కాటారం, మే 15 (విజన్ ఆంధ్ర): కాళేశ్వరంలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా, కాటారంలోని 132/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు కాటారం ఏడీఈ నాగరాజు తెలిపారు. ఈ పనుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు కాటారం డివిజన్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

# చిద్నేపల్లిలో ముమ్మరంగా సాగుతున్న జనగణన



కాటారం, మే 15 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సెస్ (జనగణన) ప్రక్రియ మండల పరిధిలోని చిద్నేపల్లి గ్రామ పంచాయతీలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ గణన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని పలు వార్డులను సర్పంచ్ సందర్శించారు. ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న వివరాల తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు అనవర్తి తిరువతి, నరివేద్ది సత్యనారాయణ లు పాల్గొన్నారు. వారికి కేటాయించిన బ్లాకుల్లో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ వివరాలను ఎన్యూమరేటర్లకు ఖచ్చితంగా తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలుకు, గ్రామాభివృద్ధి ప్రణాళికలకు ఈ గణాంకాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. నమోదు ప్రక్రియలో ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సహకరించి, సరైన సమాచారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### - ACP సదానందం



కొమురవెల్లి, మే 15 ( విజన్ ఆంధ్ర ): కొమురవెల్లి మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో సిపి మేడం ఆదేశాల మేరకు సిద్దిపేట సురక్ష నేత్ర లో భాగంగా 10 సీసీ కెమెరాలను హుస్నాబాద్ ఏసిపి సదానందం ప్రారంభించారు. ఏసిపి మాట్లాడుతూ సీసీ కెమెరాలు యొక్క ప్రత్యేకత , వాటి వల్ల ఉపయోగాలు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వంటి నియంత్రణ కోసం సీసీ కెమెరాలు చాలా వరకు ఉపయోగపడతాయి వీటివల్ల నేరాలను చాలావరకు నియంత్రించవచ్చని తెలియజేశారు. సీసీ కెమెరాలను ప్రతి గ్రామాల్లో ఏర్పాటు చేసుకోవాలని దీనికోసం ప్రజలు కూడా సహకరించాలని కోరారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా కూడా త్వరగా తెలుసుకోవడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అవగాహన సదస్సు నిర్వహించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏసీపి తో పాటు కొమురవెల్లి ఎస్ఐ మహేష్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

## షాబాద్ సీఐ సూచనలు



షాబాద్, మే 15 (విజన్ ఆంధ్ర): షాబాద్ మండల కేంద్రంలో రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు షాబాద్ సీఐ అవగాహన కల్పించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో, పరస్పర గౌరవ భావంతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ కాంతా రెడ్డి మాట్లాడుతూ...బక్రీద్ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజా ప్రదేశాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే, సామాజిక మాధ్యమాల్లో అపోహలు కలిగించే సందేశాలు, వీడియోలు పంపకుండా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పండుగ సందర్భంగా చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై ముస్లిం సోదరులకు సీఐ వివరంగా తెలియజేశారు. అందరూ పోలీసు శాఖకు సహకరించి, బక్రీద్ పండుగను సోదరభావంతో మరియు శాంతియుతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ఎస్ఐ లు సతీశ్, శంకర్ రెడ్డి, ఎ ఎస్ ఐ రామ్ లాల్ నాయక్, సయ్యద్ ఇమ్రాన్, అష్మత్ పాషా,సయ్యద్ ఇమ్రాన్ ముక్రం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



కొల్లాపూర్ మే 15 :(విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను మంచినీటి వాటర్ బాటిల్ లను పని ప్రదేశంలో నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలకు మంచినీటి కొరత ఉందని గ్రహించి, మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని కూలీలకు వాటర్ బాటిల్స్ ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందజేశామని వాళ్ళు తెలిపారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలని, తరచూ నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కూలీలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులు కాని లబ్ధిదారుల తొలగింపుకు శ్రీకారం



### - లబ్ధిదారుల జీవన నిర్ధారణకు శ్రీకారం, ఇంటింటికి వెళ్లి వృద్ధులు దివ్యాంగుల ధ్రువీకరణ

, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 15, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఐ డి ఓ సి, మీటింగ్ హాల్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో 'చేయూత' పెన్షన్ దారుల జీవన నిర్ధారణ వెరిఫికేషన్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మరణించిన వ్యక్తులకు అనధికారికంగా పెన్షన్ చెల్లింపులు జరగకుండా నిరోధించడం, అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటం. సాంకేతికత పరంగా టీజీ ఆన్‌లైన్ సహకారంతో అభివృద్ధి చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఫేస్ రికగ్నిషన్, బయోమెట్రిక్ వేలిముద్రల ద్వారా లబ్ధిదారుల ధృవీకరణ చేపడతారు. నిర్వహణ లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో వార్డు అధికారులు బిల్ కలెక్టర్లు ఈ ప్రక్రియను నిర్వహిస్తారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వారి ఇళ్ల వద్దకే వెళ్లి ధృవీకరణ చేస్తారు. ఈ జీవన నిర్ధారణ ప్రక్రియ మే 15, 2026 నుండి ప్రారంభమై, జూన్ 15, 2026 నాటికి పూర్తి చేయబడుతుందని, సాంకేతిక కారణాల వల్ల ముఖ గుర్తింపు లేదా వేలిముద్రలు విఫలమైతే, అటువంటి కేసులను ప్రత్యేకంగా జాబితా తయారు చేసి తదుపరి చర్యలు తీసుకుంటారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ , డి.పి.యం, టీజీ ఆన్‌లైన్ ప్రతినిధులు పాల్గొని సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను సూచించారు.

# సరాఫ్ పల్లి లో హనుమాన్ ఆలయం అన్నదానం

చౌటకూర్ మే 15 ( విజన్ ఆంధ్ర) :- మండలంలోని పరిధిలోని సరాఫ్ పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో వద్ద శుక్రవారం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కలాలి శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద నిర్వహించిన నూతన కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు రాత్రి వేళల్లో భజనలు , కీర్తనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శివరాజ్ గౌడ్ తెలిపారు. ఆలయం పునర్నిర్మాణం చేసినప్పటికీ నుంచి ప్రతీ ఏటా గ్రామంలో ఎవరో ఒకరు అన్నదానం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది తమ వంతుగా గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమాన్ని ఎయిర్పోర్ట్ చేస్తామని ఆయన తెలిపారు.

### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

# ఆర్థిక సాయం అందజేత



మల్హార్, మే15 విజన్ ఆంధ్ర: మలహర్ రావు మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో ఇటీవల మరణించిన వోణపాకల రామమ్మ కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ బండారి నరసింహం పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మాలహల్ రావు, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు తాటికొండ కేశవ చారీ, బియ్యాన్ని రాజమౌళి, కందుగుల పోషక్క, వంశి, బియ్యాన్ని కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజసమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట బుంగ మర్మత్ పనులు చేపట్టిన చందంపేట రుద్రారం గ్రామ సర్పంచులు

చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర ):15:మండలం చందంపేట రుద్రారం గ్రామాల పెద్ద చెరువు కట్ట గత కొంతకాలం నుండి బుంగపడి నీరు వృధాగా పోతున్న విషయాన్ని గమనించిన రైతులు ఆయా సర్పంచ్లకు సమాచారం అందించగా వెంటనే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి ఇరిగేషన్ అధికారులతో మరమ్మత్ పనులు ప్రారంభించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో రుద్రారం సర్పంచ్ ఆకుల సంతోష నవీన్ కుమార్ చందంపేట సర్పంచ్ నాయిని ప్రవీణ్ రెండు గ్రామాల వార్డు సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీతో దేశ విద్యా వ్యవస్థ పరువును దిగజార్చిన కేంద్ర ప్రభుత్వం

### టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ధ్వజం

హైదరాబాద్ : నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ, దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు వ్యవహారంతో విద్యా వ్యవస్థ పరువును కేంద్ర ప్రభుత్వం దిగజార్చిందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ధ్వజమెత్తారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో శుక్రవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం అత్యంత ఆందోళనకరమని, ఈ సంక్షోభానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్ పరీక్ష రాశారని, అలాంటి కీలక పరీక్షలో అవకతవకలు చోటు చేసుకోవడం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలను సక్రమంగా, పారదర్శకమైన పరీక్ష వ్యవస్థను నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మండిపడ్డారు. ఎంతో మంది తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆభరణాలు అమ్మి తమ పిల్లలను ఈ నీట్ పరీక్షకు సిద్ధం చేశారనీ, నీట్ పరీక్ష ప్రశ్నపత్రాలు లీకేజీ ఆరోపణలు, పరీక్ష రద్దు వ్యవహారం పరిణామంతో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును, వారి ఆశలను గల్లంతు చేస్తూ




అంధకారంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా అధైర్యపడకుండా ఉండాలనీ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి తెలిపారు.

# కాటారంలో కోర్టు ఏర్పాటుకై భవనాల పరిశీలన

### -జిల్లా జడ్జీ చంద్రకళ

కాటారం, మే 15 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని డివిజన్ కేంద్రమైన కాటారం లో కోర్టు ఏర్పాటుకై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ భవనాలను పరిశీలించారు. ఏప్రిల్ 30 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త కోర్టుల ఏర్పాటు కోసం జీవో విడుదల చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం కాటారం మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ స్థానిక న్యాయవాదులతో కలిసి పలు భవనాలను సందర్శించి, పరిశీలించారు. కోర్టు నిర్వహణకు అనుకూలమైన వసతులు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు వంటి అంశాలను స్థానిక న్యాయవాదులు ఆకుల రాములు, మెషినేని శ్రీనివాస్ రావు, అబ్దుల్ కలాం, రంజిత్ కుమార్, ఆరేల్లి వెంకట స్వామి, రేపాల సంతోష్, ఇందారపు శివ కుమార్, వాల శ్రవణ్ రావు, పొలం సతీష్ లతో కలిసి భవనలను పరిశీలించారు. గత కొంతకాలంగా ఎదురు చూస్తున్న కాటారం ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత



సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కోర్టు స్థాపన దిశగా జరుగుతున్న ఈ చర్యలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. స్థానిక న్యాయవాదులు కూడా కోర్టు స్థాపనపై తమ అభిప్రాయాలను, అవసరాలను జడ్జి కి వివరించారు. త్వరలోనే కాటారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు జరిగి ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొనగా, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్తాత్రేయ.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్థూ . తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి.

క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమన్న సీఎం రేవంత్ రెడ్డి.

క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్న సీఎం .

నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందన్న ముఖ్యమంత్రి.



హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామన్న సీఎం.

ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని సూచన.



# జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలు

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి**

కడప,మే15 (విజన్ ఆంధ్ర) వైఎస్సార్ కడప జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) కార్యక్రమాన్ని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జూన్ 5 నుంచి 14 వరకు సిబ్బందికి శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు ఇంటింటి సర్వే చేపడతారని తెలిపారు. జూలై 21న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు. అలాగే జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్,అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 18 వరకు వాటి పరిష్కారం పూర్తి చేస్తామని వెల్లడించారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22న ప్రచురిస్తామని తెలిపారు.

అర్హత తేదీల ప్రకారం 01-07-2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువత ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# అనాధ కుటుంబానికి అండగా ఉంటా..

కొల్లాపూర్ మే 15 : (విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తల్లారి ఈశ్వరమ్మ (45) మృతి చెందారు.... గత నాలుగు సంవత్సరాలు క్రితం ఇంటి పెద్ద దిక్కు అయినా తండ్రి తలారి భగవంతు మృతి చెందాడు , వీరికి ముగ్గురు ఆడ కూతుర్లు ఓ బాబు ఉన్నారు.అన్ని తానే అలనా పాలన చూస్తున్న కన్నతల్లి తలారి ఈశ్వరమ్మ కూడా మృతి చెందడంతో ఆ కుటుంబం అనాధగా మిగిలిపోయింది. శుక్రవారం గ్రామ సర్పంచ్ శశికళ అమరేశ్వర్ ద్వారా విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుర గౌని నిర్మల నిరంజన్ గౌడ్ ఆ కుటుంబాన్ని ఫోన్ ద్వారా పమర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా దశదిన ఖర్చుల నిమిత్తం రూ 5000 నగదు,50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లూరు గ్రామ సర్పంచ్ శశికళ అమరేశ్వర్, గ్రామ ఉపసర్పంచ్ నక్క నిరంజన్ యాదవ్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నరేష్, నిరంజన్ నాయుడు, మూర్తి , మరికంటి శేఖర్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.



# పరిసరాల శుభ్రత- ఆరోగ్యానికి భద్రత

## డాక్టర్ పి. శశివర్ధన్ రెడ్డి

బద్వేలు,మే 15 (విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని, మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రాహ్మజీ అన్నారు.బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లి నందు శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించారు. అదేవిధంగా దోమలు వ్యాప్తి చెందకుండా లార్వా ను ఏ విధంగా ఉంటుందో, లార్వాను ఎలా అంతమొందించాలో, డాక్టర్ పి. శశివర్ధన్ రెడ్డి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యలు వివరించడం జరిగింది. దోమల వలన చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, బోదకాలు లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా కుళాయిలు, పైపు లీకేజీ పై దృష్టి పెట్టమన్నారు. లీకేజీలు ఉన్నచోట పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతి పదిన



తయారు చేయించి, స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి నందు ఐఇసి కార్నర్ ఏర్పాటు చేసి, ప్రజలకు దోమ కాటు వలన వచ్చు అంటువ్యాధులను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, ఈశ్వరమ్మ ,ఆశ వర్కర్ సుజాత అధిక మొత్తంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## - మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా
## - యువతి మృతి



?చర్ల, మే 15 (విజన్ ఆంధ్ర) : మిర్చి కోత పనులు ముగించుకుని తిరిగి వెళ్తున్న కూలీల జీవితాల్లో ట్రాక్టర్ ప్రమాదం విషాదాన్ని నింపింది, డ్రైవర్ అతివేగం, మద్యం మత్తు కారణంగా ట్రాక్టర్ బోల్తా పడి ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి,

? ?తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది,చర్ల నుండి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్, సరిహద్దు సమీపంలోని పామేరు-తోగూడెం మధ్యలో ఒక్కసారిగా అదుపు తప్పి పల్టీ కొట్టింది, ఈ ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో సుమారు 15 నుంచి 20 మంది వరకు కూలీలు ఉన్నట్లు సమాచారం

**?ఒకరి మృతి పలువురికి గాయాలు**

?ఈ ప్రమాదంలో 18 ఏళ్ల యువతి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన కూలీలకు తీవ్ర గాయాలవ్వడంతో కొట్టుమిట్టాడుతుండగా గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం సమీప ఆసుపత్రికి తరలించారు, క్షతగాత్రులలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

**?మద్యం మత్తులో డ్రైవర్**

?ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు, ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ ఘటనా స్థలం నుండి పరారయ్యాడు,?అయితే ట్రాక్టర్ కి నెంబర్ ప్లేట్లు లేకపోవడం గమనార్హం ,విషయం తెలుసుకున్న పామేరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసుకున్నారు, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

**- ప్రతి విద్యార్థి గ్రంథాలయమునకు వెళ్లడం అలవాటు చేసుకోవాలి**

**- మండల విద్యాధికారి గణేష్ సింగ్**

(విజన్ ఆంధ్ర) మాగనూర్ మే 15గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని ప్రతి విద్యార్థి ప్రతిరోజు గ్రంథాలయమునకు వెళ్లి పుస్తకాలు దినపత్రికలు చదవడం అలవాటు చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి గణేష్ సింగ్ తెలిపారు, శుక్రవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో లైబ్రరియన్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గణేష్ సింగ్ హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు, ప్రతిరోజు వార్త దినపత్రికలు మహనీయుల చరిత్రలు, గత దశాబ్దాల పాలకుల చరిత్రలు ,దేశానికి సంబంధించిన పుణ్యక్షేత్రాలు, కథ లకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం మండల విద్యాధికారి గణేష్ సింగ్ ను లైబ్రరీయన్ కృష్ణయ్య శాలువతో సన్మానించారు, అనంతరం మిఠాయి పంచడం జరిగింది ,,ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, స్థానికులు చంద్రశేఖర్ రెడ్డి ,చాకలి నరసింహులు ,లక్ష్మి, యువకులు కిరణ్, కార్తీక్ విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు,



# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన టీఆర్ ఎస్

పెబ్బేరు, మే 15 ( విజన్ ఆంధ్ర ) వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామ పరిధిలోని చింతల చెరువు--కుంట ఆంజనేయస్వామి చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు టీఆర్ఎస్ పార్టీ తరపున బీసీ జిల్లా అధ్యక్షుడు జయంతి నాయుడు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండల తీవ్రత మధ్య కష్టపడి పనిచేస్తున్న కూలీలకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. గత 13 వారాలుగా ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పేస్లిప్‌లు ఇవ్వలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా, కూలీల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో ప్రస్తుతం ఇస్తున్న రూ.300 కూలీ సరిపోవడం లేదని తెలిపారు.

ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కూడా చాలడం లేదని, శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నడవలేని స్థితికి చేరుకుంటున్నామని కూలీలు వాపోయారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు జయంతి నాయుడు, రాష్ట్ర నాయకురాలు అవపురం కళ్యాణి, అంజనేయులు, వెలగొండ సంధ్య, గ్రామ యువకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాప్ లపై సెమినార్ నిర్వహించిన

## -- వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్



యాదాద్రి మే 15 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శుక్రవారం జ్యువెలరీ షాపుల యజమానులు, సిబ్బందికి భద్రతా చర్యలపై ఎస్ఐ. యుగేందర్ గౌడ్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. నిఘా పెంచడం: షాపుల చుట్టుపక్కల, లోపల అధునాతన.సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని.సూచించారు. అలారం సిస్టమ్: ఏదైనా అనుమానాస్పద చర్యలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందేలా ఎమర్జెన్సీ అలారం ఏర్పాటు చేసుకోవాలి.భద్రతా సిబ్బంది: షాపు వద్ద అనుభవజ్ఞులైన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని, అన్నారు అలాగే ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్ల వద్ద నిఘా పెట్టాలన్నారు.అనుమానితులపై నిఘా.కొత్తగా వచ్చేవారిపై,షాపు పరిసరాల్లో అనుమానంగా తిరిగేవారిపై,రెక్కీ' నిర్వహిస్తున్నారా.అన్న కోణంలో దృష్టి పెట్టాలని సూచించారు. బంగారం విక్రయాల్లో నిబంధనలను కచ్చితంగా పాటించాలని,ఈ సెమినార్ నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాల చారి ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కన్నెకంటి శ్రీనివాసా చారి ఆ సంఘం సీనియర్ నాయకులు కన్నెకంటి స్వామి మండల కార్యదర్శి దాసోజు శ్రీనివాసాచారి మండల కోశాధికారి సి హెచ్. సత్యనారాయణచారి. భోగ రవి నామల రవి.హర్షరాం తదితరులు పాల్గొన్నారు

# గోవుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



పెబ్బేరు, 15 ( విజన్ ఆంధ్ర ) రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా పెబ్బేరు పట్టణం మరియు మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు, దూడలు మరియు ఇతర పశువులను అక్రమంగా అమ్మడం, కొనుగోలు చేయడం మరియు అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా, వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పశువులను తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు, వాహన తనిఖీలు మరియు రాత్రి గస్తీ నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మత సామరస్యాన్ని పాటించాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పెబ్బేరు ఎస్ఐ గారు విజ్ఞప్తి చేశారు.

# విద్యా వ్యవస్థను కూని చేస్తున్న బిజెపి ప్రభుత్వం




పెబ్బేరు, మే 15 ( విజన్ ఆంధ్ర ) నీటుజు 2026 పరీక్ష పత్రం కారణంగా పరీక్షలు రద్దు కావడంతో దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు తీవ్ర గందరగోళం, మానసిక ఆందోళనకు గురయ్యారని గత10 ఏండ్ల బిజెపి పాలనలో ఇప్పటికే 89 సార్లు వివిధ పరీక్షా పత్రాలు లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ లీక్ కుంభకోణాలను ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వానికి నిరసనగా పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి రెడ్డి గారు,జిల్లా జనరల్ సెక్రెటరీ సుగూరు శివ గారు,యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్ గారు, అసద్ గారు,సాయి గౌడ్ గారు యువకులు పాల్గొన్నారు

# సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం..




కుకునూరుపల్లి, మే 15,విజన్ ఆంధ్ర : మెరుగైన సాగు పద్ధతులపై మండల కేంద్రంలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల వారు,

సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ వారి సహకారంతో రానున్న వానాకాలం సాగు కోసం రైతులను సమాయత్తం చేయడం, మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని" నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్వేత మాట్లాడుతూ. రైతు సోదరులకు మార్కెట్ డిమాండ్ ఉన్న వరి వివిధ రకాలు సాగు కెఎన్ఎం-1638, బిపీటీ -5204, అనుగుణం అని , సిఫారసు మేరకు యూరియా వాడకశీ, వివిధ పంటలో యూరియా మోతాదు, రసాయనాలను అవసరాన్ని బట్టి వినియోగశీ - నేల సంరక్షణ, పచ్చిరొట్ట ఎరువులు వాడకం గురించి అవగాహన కలిగించారు. అనంతరం శ్రీ. సురేందర్, మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా, ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు అడవి పందులు మరియు కోతుల బెడద ఉన్న ప్రాంతాలలో యాజమాన్య పద్ధతుల, లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి గోవింద రాజు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల వాడకం, వాటి ఉపయోగం, లింగర్షక బుట్టలు ఉపయోగాలు, వరి లో మొగి పురుగు వల్ల కలిగే నష్టాలు, పరిష్కారం రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీహరి, రమ్య శ్రీ, వ్యవసాయ. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా తిరునక్షత్ర వేడుకలు

ఏన్కూరు, మే 15(విజన్ ఆంధ్ర): నాచారం శ్రీ అద్భుతవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం 24వ తిరునక్షత్ర వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అశేష భక్త జన సందోహం మధ్య స్వామివారి శిలా రూపానికి అభిషేకాలు చేశారు. సామూహిక కుంకుమార్చన పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మొగిలి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి అనిత రెడ్డి స్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించారు. ఉదయం నుండే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 5 గంటలకు మేలుకొలుపు, 10:30 గంటలకు 108 కలశములతో అభిషేకాలు, 11 గంటలకు స్వామివారికి నూతన వస్త్ర సమర్పణ, అలంకారం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకారి ఎస్ వి డి ప్రసాద్, ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చరణ్ యాదవ్‌ను సన్మానించిన భువనగిరి ఎంపీ

భువనగిరి మే 15( విజన్ ఆంధ్ర): లైవ్ స్టాక్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన చరణ్ కౌశిక్ యాదవ్ ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అత్తర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలు ఆదాయ వనరులను పెంచుకోవాలి – రాజయ్య

భువనగిరి మే 15( విజన్ ఆంధ్ర ): ప్రతి మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంచుకునే విధంగా చూసుకోవాలని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని కలెక్టర్ సమావేశ మందిరము లో తూర్పు తెలంగాణ స్థానిక సంస్థల ప్రతినిధులు మరియు అధికారులతో రాజయ్య సమావేశమై పలు అంశాలపై వివరించినారు. అదేవిధంగా స్థానిక సంస్థలు తమ ఆదాయ వనరులను పెంచుకునే విధానం మరియు స్టేట్ ఫైనాన్స్ ద్వారా స్థానిక సంస్థలకు ఇచ్చే నిధులు మరియు ముఖ్యమైన సమస్యలు చర్చించి ఈ సమావేశం ద్వారా సూచనలు సలహాలు తెలియపరిచినారు. ఈ సమావేశానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

భువనగిరి మే 15( విజన్ ఆంధ్ర ) : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించినారు.

సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించినారు. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చి, అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు.



సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

## గ్రంథాలయ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలి- చైర్ పర్సన్ రజిత



పరిగి, మే 15(విజన్ ఆంధ్ర ): గ్రంథాలయాలను సద్వినియోగపరచుకొని పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సముపార్జన జరగాలని మున్సిపల్ చైర్ పర్సన్ రజిత కోరారు. పరిగి పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ గ్రంథాలయాలని ఉపయోగించుకొని విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, ఎంఈఓ అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు యూసుఫ్,ఎజాస్ ఆరిఫ్ పటేల్, బాదం అఖిల శ్రీనివాస్, లైబ్రేరియన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ శాఖ అవగాహన సదస్సు

పెద్ద శంకరంపేట్:మే15:విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలం లోమడిశెట్టిపల్లి గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది దీనిలో భాగంగా రైతులకు సమతుల్య ఎరువుల యజమాన్యం, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ,ఫార్మర్ రిజిస్ట్రీ అదేవిధంగా పామాయిల్ పంటపై అవగాహన నిర్వహించడం జరిగింది రైతులు శ్రీవరి పద్ధతిలో వరి పండించినచో అధిక లాభాలు పొందవచ్చు అని వివరించడం జరిగింది వివిధ రకాల సన్న రకాలు వరి విత్తనాలపై అవగాహన చేయడం జరిగింది రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలని దీనివలన భూమిలో గల పోషకాలు సమతుల్యానికి మారుతాయని వివరించడం జరిగింది జిప్సం సబ్సిడీపై సరఫరా జరుగుతుందని అవసరం ఉన్న రైతులు వెంటనే డిడి తీయాలని తెలియజేయడం జరిగింది మడిశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ కుమార్ ఉపసర్పంచ్ మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఏఈఓ అఖిల్ ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్ కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**-యూరియా వినియోగం తగ్గించాలి.**

**-శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను రైతులు పాటించాలి.**

**-సాగు ఖర్చులు తగ్గించి ఆర్థికంగా ఎదగాలి.**

పరిగి, మే 15(విజన్ ఆంధ్ర) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం శుక్రవారం దోమ మండల పరిధిలోని బ్రహ్మణపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఆర్. ప్రభాకర్ రావ్ సమక్షంలో నిర్వహించారు. వ్యవసాయ పరిశోధనా వరి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డా.స్వర్ణలత దేవి మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. యూరియా అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని దీర్ఘకాలిక ఉత్పాదకత తగ్గుతుందని పేర్కొన్నారు. యూరియా వినియోగం తగ్గించడం ద్వారా సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. అలాగే రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని తెలిపారు. అధిక రసాయనాల వాడకం



వల్ల పర్యావరణం, నేలతల్లి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. పురుగుల మందుల ప్రభావం వల్ల రైతులకు మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు కూడా నశిస్తున్నాయని తెలిపారు. మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలు అయిన ఆర్.ఎన్.ఆర్ 15048, కే.ఎన్.ఎం 1638, జే.జి.ఎల్ 1798, డబ్ల్యు.జి.ఎల్ 44 రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. కీటక శాస్త్ర, మొక్కజొన్న పరిశోధన విభాగం శాస్త్రవేత్త డా. సి హెచ్ అనూష మాట్లాడుతూ నీటి నిర్వహణలో భాగంగా వరి సాగులో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ (ఎడబ్ల్యుడి) పద్ధతిని అనుసరించడం ద్వారా సాగునీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. అలాగే స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్ వంటి బిందు సేద్య పద్ధతులను అవలంబించి నీటిని సంరక్షించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా మక్కిన పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, జీవన ఎరువులు అయిన రైజోబియం, మైకోరైజా, అజోటో బాక్టర్ వంటివి వినియోగించాలని సూచించారు. పంటలను కాపాడటానికి వేపనూనె స్ప్రే, దశపర్ణి కషాయం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి సహజ పద్ధతులను వినియోగించి రసాయన రహిత పంటలను పండించాలని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను పాటించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ చైర్మన్ యాదవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాంత కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు బాబ్యా నాయక్, సంతోష్, చెన్నయ్య, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ బి. అనిత, దిర్సంపల్లి సర్పంచ్ విజయ లక్ష్మి, గొట్లచెల్క తండా సర్పంచ్ కవిత, కొండాయపల్లి సర్పంచ్ ఆనంద్, ఆత్మ కమిటీ సభ్యులు మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



## - స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి

యాదాద్రి మే15 వలిగొండ(విజన్ ఆంధ్ర) విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ విశ్వకర్మలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని, విశ్వకర్మల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెండి బంగారు అభరణాలు చేయడమే బతుకుదెరువుగా ఉన్న సాధారణ విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు, చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని విశ్వకర్మలను. చిన్న చూపు చూడడం తగదని మిగతా కులవత్తుల వారికి ఉన్నట్లే మా విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద స్వర్ణకారులను ఆదుకోవాలని అన్నారు బతుకుదెరువు కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు రానీయొద్దని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు. కుల వృత్తులు రోజు రోజుకు నిరాదరణకు గురి కావడంతో విశ్వకర్మలు దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తులు లేక బతుకులు భారమై కుటుంబాలను నెట్టుకొస్తున్న విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. 50 సంవత్సరాలు నిండినవారికి రూ5 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 10ఎకరాల స్థలం కేటాయించి, వృత్తి శిక్షణ,వృత్తి చేసుకోవడానికి చిన్నతరహా పరిశ్రమల రూపంలో కులవృత్తులు ఒకే చోట నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



పెద్ద శంకరంపేట్: మే 15: విజన్ ఆంధ్ర: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట్ ప్రభుత్వ గ్రంథాలయంలో శుక్రవారం ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు, యువత, పాఠకుల్లో పఠనాసక్తి పెంపొందించడం, గ్రంథాలయ వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లైబ్రేరియన్ వి. సుజాత తెలిపారు. ప్రదర్శనలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, వ్యవసాయం, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు గ్రంథాలను అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, ఎంఈఓ వేణు శంకర్, లైబ్రేరియన్ సుజాత, పాఠకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఉపాధి హామీ పథకాన్ని అవకతవకలు లేకుండా అమలు చేయాలి



**-పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి .**

**-వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులు దోమ తొట్టి పుల్లయ్య.**

కల్లూరు, మే 15(విజన్ ఆంధ్ర ) : ఉపాధి హామీ పథకం పాత పద్ధతి లోనే అమలు చేయాలి అని దేశ వ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బందు లో భాగంగా ఎర్రబోయినపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దోమ తొట్టిపుల్లయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ , గ్రామాలలో ఉపాధి హామీ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, గ్రామీణ పేదలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని, అలాగే విబిజి రాంజీ బిల్లును రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, గ్రామీణ పేదల జీవనోపాధి కోసం ఉపాధి పనులను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది కాబట్టి పై డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిగుళ్ల బాబు బీరవల్లి మోహన్రావు బీరవల్లి కరిష్మా , పెద్ద అంజి, తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ బుసిగంపల అంజనేయులు



లింగాల గణపురం మే 15 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామం లోని ఇటీవల మరణించిన మబ్బు చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000/- అక్షరాల ఐదు వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించి అన్నివేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కళ్లెం టెంపుల్ చైర్మన్,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లపల్లి గ్రామంలో చోరీ

## ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

పెద్ద శంకరంపేట్: మే 15: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను అపహరించినట్లు బాధితులు తెలిపారు.

ఘటన విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు పోలీసులు అండగా ఉంటారని, నిందితులను త్వరలోనే



గుర్తించి అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. చోరీ ఘటనపై క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి పహారాను మరింత పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కావున ప్రతి గ్రామంలో ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే శుభకార్యాలు లేదా ఇతర పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. వీలైతే వాటిని తమ వెంట తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకస్తులైన వ్యక్తుల వద్ద గాని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పెద్ద శంకరంపేట్ పోలీసులు, క్లూస్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయం సద్వినియోగం చేసుకోండి

### - సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్

అందోల్ మే 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి )ప్రజాపాలన కార్యక్రమములో భాగంగా మెదక్ జిల్లా అల్లాదుర్గం గ్రంథాలయంలో శుక్రవారం ఉదయం11:30 నిమిషాలకు ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ , సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఎం ఈ ఓ లక్ష్మణ్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సారిక పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ లైబ్రేరియన్ సుజాత విద్యార్థిని విద్యార్థులు యువత పత్యంశ శక్తిని పెంపొదిచడం గ్రంథాలయం వినియోగని మరింతగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈకార్యక్రమని నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో భాగంగా సౌమ్య సురేష్ గౌడ్ మాట్లాడుతూ పోటి పరిక్షాలకు సంబంధించిన పుస్తకాలతోపాటు విజ్ఞాన శాస్త్రం వ్యవసాయ శాస్త్రం ఆరోగ్యం వ్యక్తిత్వ వికాసానికి సంబంధిచినా పుస్తకాలు ద్వారా ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ అనేకరకాల పోటి పరీక్షలతో పాటు గ్రంథాలయంలో తెలుగు దినపత్రికలు,పుస్తకాలు ఉన్నాయి కాబట్టి సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు యూత్ కు వినియోగంతో పాటు ఆరోగ్యం కరమైన విషయాలను తెలుసుకోవచ్చని వారు తెలిపారు.

## రుద్రారంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

మల్హర్, మే 15 విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని రుద్రారం విద్యుత్ సబ్–స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు 5 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం విజయవంతంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్‌ఈ బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై, ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రుద్రారం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ లోడ్ సమస్యను అధిగమించడానికి, రైతులకు, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఈ అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. దీనివల్ల చుట్టుపక్కల గ్రామాలకు లో–వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎంఆర్‌టీ డీఈ సదానందం, ఆపరేషన్ డీఈ నాగరాజు, టీఆర్‌ఈ ఏడీఈ కన్స్ట్రక్షన్, ఏడీఈ, ఆపరేషన్ ఏడీఈ, కొయ్యూర్ విద్యుత్ శాఖ ఏఈ, సబ్–స్టేషన్ సిబ్బంది, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

# వానాకాలం సాగుకు రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి

**- సరైన సమయంలో విత్తనం... సరైన పంట ఎంపికే ఈ ఏడాది రైతుకు రక్షణ**

**- జూన్ రెండో వారం తర్వాతే ప్రధాన సాగుకు అనుకూల పరిస్థితులు**

**- రైతులకు కాంగ్రెస్ నాయకులు ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి సూచన**



ఈ ఏడాది వానాకాలం సాధారణం కంటే కొంత బలహీనంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా రైతులు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి సూచించారు. భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాల ప్రకారం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యంగా రావడం, ప్రాంతాలవారీగా అసమానంగా కురిసే అవకాశం ఉందన్నారు. ఎల్‌నినో అంటే ముఖ్యంగా భారతదేశంలో రుతుపవనాలను బలహీనపరిచి కరువులు, అధిక వేడి (వడగాల్పులు) వంటి విపరీత పరిస్థితులకు కారణమవుతుంది. రైతులు తొందరపడి పొడి భూముల్లో ముందస్తు విత్తనాలు వేయకుండా కనీసం 2-3 సార్లు మంచి వర్షాలు కురిసి భూమిలో తగిన తేమ ఏర్పడిన తర్వాతే సాగు ప్రారంభించాలని సూచించారు. జూన్ రెండో వారం తర్వాత వర్షాలు బలపడితేనే ప్రధాన సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశముందని తెలిపారు.

పంటల వారీగా విత్తనాల సమయం

- పత్తి : జూన్ 15 -- జూలై 5
- సోయాబీన్ : జూన్ 20 -- జూలై 10
- కంది : జూన్ 20 -- జూలై 15
- మొక్కజొన్న : జూన్ మొదటి పక్షం
- వర్షాధార వరి : జూన్ చివరి వారం -- జూలై 20

– రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మొదటి వర్షాలకు ముందే లోతైన దుక్కి పనులు పూర్తి చేయాలని, తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే విత్తనాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎత్తైన భూముల్లో ఎండలను తట్టుకునే పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పత్తి రైతులు ప్రారంభ దశలో అధిక నత్రజని ఎరువులు వాడకూడదని, సోయాబీన్ సాగు సరైన తేమ వచ్చిన తర్వాతే ప్రారంభించడం మంచిదన్నారు. నల్ల రేగడి భూముల్లో పత్తి-కంది మిశ్రమ సాగు, మధ్యస్థ భూముల్లో సోయాబీన్-కంది సాగు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తక్కువ వర్షపాతం ప్రాంతాల్లో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు సాగు చేయడం మంచిదన్నారు. బోర్‌వెల్ సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో డ్రిప్ ఇరిగేషన్‌తో పత్తి లేదా మొక్కజొన్న సాగు లాభదాయకమని తెలిపారు. ం

లిజాగ్రత్తగా సాగు నిర్ణయాలు తీసుకోవాలి ఈ సీజన్‌లో వర్షాలు సమానంగా కురిసే పరిస్థితి కనిపించడం లేదని, అందువల్ల బోథ్ మండల రైతులు దశలవారీగా సాగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందిస్తుంది అని తెలిపారు.

## టేకులపల్లిలో ఘనంగా గ్రంథాలయ దినోత్సవం -- పుస్తక ప్రదర్శన ఏర్పాటు

టేకులపల్లి మే 15 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా టేకులపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం మరియు పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకులపల్లి ఉప సర్పంచ్ వసంతమ్మ, వార్డు సభ్యులు ధారావత్ కోకియా, భూక్య ఉష, వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ అనిల్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత కూడా కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వసంతమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తున్నాయని, విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వెటర్నరీ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ గ్రూప్-1, గ్రూప్-



2తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన అప్డేట్ పుస్తకాలు మన టేకులపల్లి గ్రంథాలయంలోనే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పుస్తకాల కోసం హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెం వెళ్లాల్సిన అవసరం లేదని, స్థానిక గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఆర్. నాగన్నతో పాటు గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే అక్రమ మట్టి దందా..!

**అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?**

**పైసా చట్టం అమలు కేవలం పేరుకేనా..?**

**సులానగర్‌లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు.. అధికారులు మాత్రం కనిపించరా..?**

టేకులపల్లి మే 15(విజన్ ఆంధ్ర) టేకులపల్లి మండలం పరిధిలోని సులానగర్ గ్రామం లో కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం ఇప్పుడు అధికార యంత్రాంగంపైనే అనుమానాలు రేకెత్తిస్తోంది. గ్రామ శివారులో జెసిబీలతో భారీ ఎత్తున మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం గ్రామంలో గత కొన్ని రోజులుగా నిరంతరంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిబీలు పనిచేస్తుండగా, ట్రాక్టర్లు వరుసగా మట్టిని తరలిస్తున్నాయని చెబుతున్నారు. ఇంత బహిరంగంగా తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు ఎలాంటి తనిఖీలు



నిర్వహించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చిన్న స్థాయి పనికైనా అధికారులు అనుమతులు, పత్రాలు అడుగుతారు. మరి ఇంత పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతుంటే అధికారులకు కనిపించడంలేదా..?” అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులు సందర్శించకపోవడం, యంత్రాలు బహిరంగంగానే పనిచేస్తున్నా చర్యలు లేకపోవడం వెనుక ఎవరి ఒత్తిళు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న పైసా చట్టం ప్రకారం గ్రామ సభ అనుమతి లేకుండా భూసంబంధిత కార్యకలాపాలు చేపట్టరాదు. కానీ సులానగర్‌లో మాత్రం గ్రామ సభ అభిప్రాయం లేకుండానే తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికార యంత్రాంగం స్పందించకపోవడం పైసా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నట్టేనని గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మట్టి మాఫియా రెచ్చిపోతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల అండ లేకుండా జెసిబీలు, ట్రాక్టర్లు రోజంతా ఎలా తిరుగుతాయి..? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి అక్రమ మట్టి దందాకు సహకరిస్తున్నారనే అనుమానాలు కూడా బలపడుతున్నాయి.

ఇప్పటికే తవ్వకాల వల్ల గ్రామ పరిసరాల్లో భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలంలో ఇవి ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, వ్యవసాయ భూములు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి

# ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం:

### - ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మే 16 (విజన్ ఆంధ్ర): సొంతింటి కల ప్రతి పేదవాడి హక్కు అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో బురాన్ సుదర్శన్, దాసరి నర్సింలు, సున్నపు లక్ష్మి, గుడేన్నోళ్ల శంకరమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాల స్వగృహ స్వప్నం సాకారమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్ కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, బండారి శైలజఆగిరెడ్డి, మూడవత్ కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మద్దెల చింటు, గిరిధర్ రెడ్డి, ఖదీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ ఎస్సై డి సుధాకర్ అద్వర్యంలో చెక్పోస్ట్ ఏర్పాటు

భూపాలపల్లి జిల్లా, రేగొండ, మే 15 (విజన్ ఆంధ్ర) బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు మధ్య దళారులు అక్రమంగా పశువులను విక్రయిస్తారని ఉద్దేశంతో రేగొండ ప్రభుత్వ వైద్యశాల వద్ద పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారిలో రేగొండ ఎస్సై డి సుధాకర్ అద్వర్యంలో చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, ఘన్పూర్ సిఐ కరుణాకర్ రావులు చెక్ పోస్ట్ ను పరిశీలించారు. అధికారులకు తగిన చూసినట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పశువులను రవాణా చేయదలచుకున్న వ్యక్తులు కచ్చితంగా సరియైన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల కేసులు నమోదు చేసి పశువులను గోచాలకు తరలించడం



జరుగుతుందని అన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని వేరే సంఘాల వ్యక్తులు తనిఖీలు చేయడం ఆపడం లాంటి పనులు చేయడం తప్పిదంగా భావించడం జరుగుతుందని అలాంటి వ్యక్తులు పోలీస్ వారికి సమాచారాన్ని చేరవేసిన వేళ మేమే వారిపై చట్టరితే చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఎస్సై డి సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధరల భారం మోయలేక సామాన్యుడు సతమతం:

### తినక తప్పదు  కొనక తప్పదు అనే నిస్సహాయ స్థితిలో సామాన్యుడు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే15,( విజన్ ఆంధ్ర ప్రతినిధి): నిత్యం మారుతున్న ధరల పట్టిక సామాన్యుడి గుండె చప్పుడును పెంచుతోంది. నిన్న బంగారం, వెండి. నేడు పెట్రోల్, డీజిల్, గ్యాస్. రేపు పప్పులు, ఉప్పులు. ఇలా ఒకదాని వెంట ఒకటి పోటీ పడి పెరుగుతుంటే, సామాన్యుడి బ్రతుకు బండి ముందుకు సాగడం కాదు కదా, ఉన్నచోటే కుప్పకూలిపోయేలా ఉంది.

ఆగని ధరల చక్రం

పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అంటే కేవలం వాహనాల ఖర్చు పెరగడం మాత్రమే కాదు.రవాణా ఖర్చులు పెరిగి, పొలంలో పండే కూరగాయల నుండి ఫ్యాక్టరీలో తయారయ్యే వస్తువుల వరకు ప్రతిదీ భారమవుతుంది.

ఇది ఒక చైన్ రియాక్షన్. సామాన్యుడి జేబుకు చిల్లు పడటం ఇక్కడే మొదలవుతుంది.

ఆదాయం స్థిరం ఖర్చులు అనంతం

ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం ఆదాయం ఏడాదికి ఒకసారి పెరుగుతుందో లేదో తెలియదు కానీ, ఖర్చులు మాత్రం నెలకు రెండుసార్లు మారుతున్నాయి.

సామాన్యుడికి ఆడపిల్ల పెళ్లి ఒక కలగా మారుతోంది. ఇంధనభారం వల్ల ఆఫీసుకో, పనికో వెళ్లడం ఒక విలాసంగా మారుతోంది.

నిత్యావసరాలు ప్లేటులో అన్నం తగ్గుతోంది, ఆందోళన పెరుగుతోంది.

బ్రతుకు పోరాటం

"తినక తప్పదు.. కొనక తప్పదు అనే నిస్సహాయ స్థితిలో సామాన్యుడు ఉన్నాడు.

పండగలు, పబ్బాలు పక్కన పెట్టి, కేవలం కడుపు నింపుకోవడానికే రోజంతా కష్టపడాల్సి వస్తోంది. ఆదా అనే పదానికి అర్థం మారిపోయి, అప్పు అనే పదం జీవితంలో భాగమైపోతోంది.

ప్రభుత్వం గణాంకాలు చూపిస్తుంది, కానీ సామాన్యుడు తన ఖాళీ జేబును చూసుకుంటాడు. అభివృద్ధి అంటే కేవలం అంకెల్లో ఉండటం కాదు, ఒక సగటు మనిషి తన కనీస అవసరాలను గౌరవప్రదంగా తీర్చుకోగలగడం.

అన్నీ పెరుగుతున్నాయి ఒక్క సామాన్యుడి సహనం, ఆశ తప్ప.ఇలాగే కొనసాగితే, విలాసాల మాట దేవుడెరుగు, కనీస అవసరాల కోసమే మనిషి తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది.

వ్యవస్థలు మారాలి, ధరలు అదుపులోకి రావాలి. లేదంటే 'బ్రతుకు బండి' చక్రాలు ఊడిపోయి మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 15, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజాపాలన -- ప్రగతి నివేదిక కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో "లైబ్రరీ డే"ను ఘనంగా నిర్వహించారు. జ్ఞాన వికాసానికి, పఠన సంస్కృతి అభివృద్ధికి గ్రంథాలయాల ప్రాధాన్యతను సమాజానికి తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి, విజయకుమారి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, బి. నరసింహులు యాదవ్, మండల విద్యాధికారి  ఎన్. బాబు సింగ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వివిధ పుస్తక విభాగాలను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలు, సాహిత్య గ్రంథాలు, చరిత్ర, విజ్ఞాన శాస్త్ర పుస్తకాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రంథాలయాలు సమాజానికి విజ్ఞాన కేంద్రాలు. పుస్తక పఠనం మనిషిలో జ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని పెంపొందిస్తుంది.



ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగస్తులు గ్రంథాలయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు" అని అన్నారు. ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, గ్రామీణ స్థాయిలో కూడా పఠన సంస్కృతిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా పుస్తకాల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదని పేర్కొన్నారు. గ్రంథాలయంలో చదవడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, విశ్లేషణా సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గ్రంథాలయాలు ఇంతగానో ఉపయోగపడతాయని, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, అవసరమైన అధ్యయన సామగ్రిని అందుబాటులో ఉంచేందుకు విద్యాశాఖ తరఫున సహకరిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు పొందిన సుమారు 20 మంది అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు తమ విజయ గాథలను ఇతర విద్యార్థులతో పంచుకుంటూ, గ్రంథాలయంలో క్రమం తప్పకుండా చదవడం వల్లే తాము విజయం సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని నిరంతరం వినియోగిస్తున్న పాఠకులను కూడా ప్రత్యేకంగా అభినందించారు.

కార్యక్రమానికి మండల విద్యాధికారి  సమన్వయకర్తగా వ్యవహరించడంతో పాటు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా కూడా సేవలందిస్తూ కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా ముందుకు నడిపించారు.

చివరగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, నాగవేణి మాట్లాడుతూ, కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు, అధికారులు, పాఠకులు, విద్యార్థులు, ఉద్యోగార్థులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, విద్యార్థులకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా సేవలను విస్తరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాఘవేంద్ర, ప్రవాలిక, విద్యాశాఖ సిబ్బంది, సుమారు 75 మంది ఉద్యోగార్థులు, విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.